# రామన్నపేటలో గులాబీ రెపరెపలు

- అభివృద్ధి కావాలో, అరాచక శక్తులు కావాలో ప్రజలు ఆలోచించాలి
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, అక్టోబర్ 17: త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని సేవకుడిగా పనిచేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. మండల కేంద్రంలో మల్లికార్జున రైస్‌మిల్ నుంచి బస్టాండ్ వరకు మంగళవారం భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి జరిగే యుద్ధం ఇది అని అభివృద్ధి కావాలో అరాచకం కావాలో మీరే నిర్ణయించుకోవాలన్నారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం అరాచకాన్ని అంతం చేయడానికే బీఆర్‌ఎస్ జెండాను పట్టానని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఒకే జెండా. ఒకే నాయకుడని కాంగ్రెస్ పార్టీకి జిల్లాకో ముగ్గురు ముఖ్యమంత్రుల అభ్యర్థుల ఉన్నారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వ్యక్తికి పాతరేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది అన్నారు. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో పేదల అభ్యున్నతికోసం ప్రకటించిన మ్యానిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. రామన్నపేటలో ఇప్పటికి రూ. 30 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, బీఆర్‌ఎస్ మండలప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షకార్యదర్శులు పోతరాజుసాయి, జాడ సంతోష్, సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, అప్పం లక్ష్మీనర్సు,మెట్టు మహేందర్‌రెడ్డి, ఉప్పు ప్రకాష్, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, చెరుకు సోమయ్య, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీశ్, గాదె పారిజాత,ఎండి ఆమేర్, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు బందెల రాములు, కన్నెబోయిన అయిలయ్య, నాయకులు అంతటి రమేశ్, బద్దుల రమేశ్, బత్తుల వెంకటేశ్, రామిని రమేశ్, బొక్క పురుషోత్తంరెడ్డి, ఆవుల నరేందర్, ఆముద లక్ష్మణ్,మీర్జా ఇనాయత్ బేగ్, బొడ్డు అల్లయ్య, లవణం రాధికారాము, బడుగు రఘు పాల్గొన్నారు.



చిట్యాల: సంతోష్‌నగర్‌లో దుర్గామాత వద్ద అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## దుర్గామాతకు ఎమ్మెల్యే పూజలు

నకిరేకల్ : దేవీ శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నకిరేకల్ 20వ వార్డులో కనకదుర్గ విగ్రహం వద్ద ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి, నాయకులు పెండెం సదానందం, నడికుడి వెంకటేశ్వర్లు, చౌగోని సైదులు పాల్గొన్నారు.

- చిట్యాల : చిట్యాలలోని సంతోష్‌నగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బుస్సా శ్రీలక్ష్మీశ్రీనివాస్ దంపతుల సహకారం ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, నాయకులు ఖఇ పొన్నం లక్ష్మయ్య, తేరట్‌పల్లి హన్మంతు, పందిరి శ్రీనివాసులు, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, పాటి మాధవరెడ్డి, సిలివేరు శేఖర్, రంగా వెంకటేశ్వర్లు, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు , కడారి సత్యనారాయణ, ఎడ్ల మురళి, గిరి, నవీన్ పాల్గొన్నారు.

## 108 నైవేద్యాలతో నివేదన

చిట్యాల : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి 108 రకాల ప్రసాదాలతో నైవేద్యాన్ని సమర్పించారు.



108 రకాల నైవేద్యాలు

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్



అయిటిపాములలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్

కట్టంగూర్, అక్టోబర్ 17 : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. అయిటిపాముల, కట్టంగూర్ ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించి వసతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ డెంకెన స్వప్న, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు ఉన్నారు.

## 20న హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

శాలిగౌరారం, అక్టోబర్ 17 : శాలిగౌరారంలోని సీతారామచంద్రస్వామి ఆలయం ఆవరణలో నిర్మించిన రామ భక్త హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈనెల 19,20 తేదీల్లో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.20న శాంతి కల్యాణం, విగ్రహ ప్రతిష్ఠ, అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విగ్రహ దాత శాలిగౌరారం వాసి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చాడ కిషన్‌రెడ్డి సమక్షంలో జరిగే కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు.

## దుర్గామాత కు పూజలు

రామన్నపేట, అక్టోబర్17: మండలంలోని వెల్లంకి గ్రామంలోని మార్కండేయ కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారి విగ్రహం వద్ద సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం ఆయన ప్రారంభించారు .

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం కృషి చేయాలి



బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాయకులు

కట్టంగూర్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరో సారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. మండలంలోని నల్లకుంటబోలు, నారెగూడెం గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిరుమర్తి గెలుపు కోసం సమష్టిగా పని చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, సర్పంచులు పొన్నబోయిన లింగమ్మాశ్రీను, కురిమిల్ల పూలమ్మ, ఉప సర్పంచ్ ఎర్రమాద నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల సైదులు, నాయకులు కురిమిల్ల మల్లేశ్, చిట్యాల రాజిరెడ్డి, పుల్లిగిల్ల వెంకన్న, మేకల శివ, పోతరాజు నగేశ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- జిల్లా గ్రంథాలయల సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

కట్టంగూర్/ నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కట్టంగూర్ మండలం బొల్లెపల్లి, నార్కట్‌పల్లి మండలం మాండ్ర, తిరుమలగిరి గ్రామాల్లో మంగళవారం జరిగిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రా పాలకుల హయాంలో దగా పడ్డ తెలంగాణను కేసీఆర్ తొమ్మిద న్నర ఏళ్లలో బాగుచేశారన్నారు. నియోజకవర్గాని అన్ని రంగాల్లో ముందుంచిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోకసారి అత్యధిక మెజారిటీ గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సమావేశాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, జడ్పీటీసీ తరాల బలరాములు, పార్టీ ప్రధానకార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఊట్కూరి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు ఎర్ర ఉపేందర్, కొండల్, సత్తయ్య, సైదులు, నాతి శేఖర్, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.



కట్టంగూర్ : బొల్లెపల్లిలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ బలరాములు

## గ్రామాల అభివృద్ధిని అర్థమయ్యేలా వివరించాలి

- నార్కట్‌పల్లి ఎంపీపీ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి అక్టోబర్ 17: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బెండల్‌పహాడ్ గ్రామంలో మంగళవారం బీఆర్‌ఎస్ యూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందిన ప్రతి కుటుంబం బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బద్దం వరమ్మారాంరెడ్డి, రమేశ్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, బండ జగన్మోహన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



బెండల్‌పహాడ్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి

## నార్కట్‌పల్లిలో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

నార్కట్‌పల్లి : నకిరేకల్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ శ్రేణులు పట్టణంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : వస్త్ర దుకాణంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## సేవకు పురస్కారం



కంబాల శివలీల

నల్లగొండ సిటీ, అక్టోబర్ 17: కనగల్ మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ, సామాజిక కార్యకర్త, జనయేత్రి ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాతృభాషా సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా భాషా సాహిత్య, సామాజిక,విద్య, కళా, వైద్య రంగంలో చేస్తున్న సేవలను సంఘమిత్ర జాతీయ పురస్కారం పాటు భారత గౌరవ పురస్కారానికి ఎంపికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 ఢిల్లీలోని గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో తెలుగు కళా దర్బార్ ఆధ్వర్యంలో సంఘమిత్ర జాతీయ పురస్కారాన్ని అందుకోవడంతో పాటు 19న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత గౌరవ పురస్కారాలు అందుకోనున్నారు.